క్లుప్తంగా

ప్రజల ఆకాంక్షను నెరవేర్చండి



మద్దతు తెలుపుతున్న కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు సోమవారం 15వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలో జర్నలిస్టులు కూర్చున్నారు. ఈసందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మద్దూరు మండల ప్రధాన కార్యదర్శి సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై నిర్ణయం తీసుకుని ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలని కోరారు. దీక్షను జేఏసీ చైర్మన్ రామగల్ల పరమేశ్వర్ ప్రారంభించగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సంఘీభావం తెలిపారు.

'నిషేధిత జాబితా నుంచి తొలగించండి'

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని నందారం, కపూర్‌నాయక్ తండా గ్రామాల పరిధిలోని దాదాపు 932 ఎకరాల వ్యవసాయ భూమి ధరణి పోర్టల్‌లో నిషేధిత జాబితాలో ఉందని, తొలగించాలని కోరుతూ సోమవారం సర్పంచ్ బానోత్ సంతోష్‌నాయక్ కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. గత పార్లమెంట్ ఎన్నిక ముందు రోజు ఎన్నికలను బహిష్కరిస్తున్నామని గ్రామస్తులం ప్రకటించగా అప్పటి కలెక్టర్, అదనపు కలెక్టర్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి మరిచారని గుర్తు చేశారు.

మత్స్యకారులకు జీవనోపాధి

నంగునూరు(సిద్దిపేట): మత్స్యకారులకు ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చెరువుల్లో ఉచిత చేప పిల్లలను పంపిణీ చేస్తుందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల చెరువుల్లో చేప పిల్లలను వదిలారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలను సజావుగా నిర్వహించాలి

హుస్నాబాద్: వచ్చే అసెంబ్లీ ఎన్నికలను సజావుగా నిర్వహించే బాధ్యత ప్రతి ఒక్క అధికారిపై ఉందని తహసీల్దార్ రవీందర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిర్వహణపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని 6, 8, 9, 14వ సెక్టార్లలో గత ఎన్నికల సమయంలో విరివిరిగా మద్యం, చీరలు, డబ్బుల పంపిణీ చేశారని, ఈ ప్రాంతంలో పోలీస్ కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయని తెలిపారు.

రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు తరలిరావాలి

గజ్వేల్‌రూరల్: రేపు హైదరాబాద్‌లో జరిగే ఎమ్మార్పీఎస్, అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ముంద్రాతి కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం గజ్వేల్‌లో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ సాధన కోసం కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు భవిష్యత్ కార్యాచరణను రూపొందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాజు, ప్రకాష్, లింగం, కర్ణాకర్, స్వామి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

బాపూజీ జయంతి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): స్వాతంత్ర్య సమర యోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి మురళి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 27న వేములవాడ రోడ్డులో గల సుడా పార్కులో బాపూజీ విగ్రహం వద్ద జయంతి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇసుక లారీ, జేసీబీ పట్టివేత

బెజ్జంకి(సిదిదపేట): మండలంలోని గాగిల్లాపూర్ శివారులోని మోయతుమ్మెద వాగు నుంచి ఇసుకను అక్రమంగా బెజ్జంకి తరలించి లారీలో లోడు చేస్తుండగా ఆదివారం రాత్రి పట్టుకున్నట్లు ఎస్‌ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. కేసు నమోదు చేయడంతో పాటు వాహనాలను సీజ్ చేసి మైనింగ్ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు.

రిమాండ్‌కు తరలింపు

మద్దూరు(హుస్నాబాద్): సాక్షిని బెదిరించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్‌ఐ విజయ్‌కుమార్ తెలిపారు. మండలంలోని రేబర్తికి చెందిన బచ్చల చంద్రకాంత్ (23)పై నాలుగేళ్ల క్రితం పోక్సో కేసు నమోదైంది. అయితే సిద్దిపేట కోర్టులో విచారణ జరుగుతుండగా సాక్ష్యం చెప్పవద్దని బాధితురాలితో పాటు ఆమె కుటుంబ సభ్యులపై బెదిరించాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు యువకుడిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఏఎస్‌ఐ తెలిపారు.

● రోడ్డు వేశారు.. స్తంభం మరిచారు



కొమురవెల్లి మల్లన్న ఆలయం నుంచి రాజీవ్‌రహదారి వరకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నారు. గౌరాయపల్లి క్రాస్ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని కాంట్రాక్టర్ అలాగే ఉంచి బీటీ రోడ్డు వేశారు. విద్యుత్ శాఖ అధికారులను వివరణ కోరగా పంచాయతీరాజ్ శాఖకు విద్యుత్ లైన్ మార్చేందుకు అంచనాలు పంపామని, వారు డబ్బు చెల్లించగానే పనులు చేపడుతామని తెలిపారు.

- కొమురవెల్లి(సిద్దిపేట)

● దారి ఇలా.. వెళ్లేదెలా?



హుస్నాబాద్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్, డిగ్రీ కళాశాలకు వెళ్లే దారి వర్షానికి బురదతో నిండిపోయింది. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. కళాశాలల యాజమాన్యం, మున్సిపల్ పాలకవర్గం పట్టించుకోకపోవడంతో బురదలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడిందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- హుస్నాబాద్‌రూరల్

దేవాలయాల నిర్మాణానికి కృషి

కొండపాక(గజ్వేల్): దేవాలయాల నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండల కేంద్రంలో బీరప్ప ఆలయ నిర్మాణానికి ప్రభుత్వం రూ. 50 లక్షలు మంజూరు చేయగా సోమవారం ఎంపీటీసీల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణతో కలిసి భూమి పూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేవాలయ నిర్మాణానికి అవసరమైతే మరిన్ని నిధులు మంజూరు చేస్తామన్నారు. గజ్వేల్ నియోజకవర్గం నుంచి సీఎం కేసీఆర్‌కు భారీ మెజార్టీని కట్టబెట్టాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ, సంఘం అధ్యక్షుడు పెద్ద మల్లయ్య, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



బీరప్ప దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

గజ్వేల్‌రూరల్: ఆర్య వైశ్య కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ ఐవీఎఫ్ (ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్) రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్త, గజ్వేల్–ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సీ రాజమౌళిగుప్త ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్‌లో మంత్రి హరీశ్‌రావుకు వినతిపత్రం అందజేశారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

జగదేవ్‌పూర్(గజ్వేల్): బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రభుత్వ ఆసుపత్రులపై మహిళలకు భరోసా పెరిగిందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. సోమవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో జగదేవ్‌పూర్‌లో పోషక మాసోత్సవం నిర్వహించారు. అనంతరం 50 మంది గర్భిణులకు సీమంతాలు నిర్వహించి చిన్న పిల్లలకు అన్నప్రాసన చేశారు. కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, ఎంపీపీ బాలేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, సీడీపీఓ వెంకట రాజమణి, ఎంపీటీసీల జిల్లా ఫోరం జిల్లా అధ్యక్షుడు కిరణ్ గౌడ్, ఎంపీటీసీ కవితా శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

కేసుల ఛేదనకు టెక్నాలజీ తప్పనిసరి

గజ్వేల్‌రూరల్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను అడిషనల్ డీసీపీ మల్లారెడ్డి సోమవారం సందర్శించారు. ఈసందర్భంగా సీఐలు జాన్‌రెడ్డి, రంగకృష్ణతో పాటు ఎస్‌ఐలు, బ్లూకోల్ట్స్, పెట్రోకార్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ పరిసరాలను, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఘటనా స్థలాలకు చేరుకోవాలని, కేసు ఛేదనలో టెక్నాలజీని వినియోగించుకోవాలని సూచించారు. అనంతరం వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో జరిగేలా చర్యలు చేపట్టాలని, త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తరచూ గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సందర్శించాలని ఆదేశించారు.

మహాసభలకు తరలిరండి

హుస్నాబాద్: ప్రభుత్వ విద్యార్థి, వ్యతిరేక విధానాలపై సమరశంఖం పూరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వేల్పుల ప్రసన్న కుమార్ పిలుపునిచ్చారు. ఈనెల 28 నుంచి అక్టోబర్ 1వ తేదీ వరకు బీహార్‌లో జరిగే ఏఐఎస్ఎఫ్ జాతీయ మహాసభల కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించండి



దుబ్బాక: సమ్మెలో ఆశావర్కర్లు

దుబ్బాక: ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి గొడ్డుబర్ల భాస్కర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం దుబ్బాక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఆశావర్కర్లతో కలిసి నిరవధిక సమ్మెను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కరోనా సమయంలో ఆశాలు అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కొంపల్లి భాస్కర్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మంజుల, కోశాధికారి శ్యామల, తదితరులు పాల్గొన్నారు.

మిరుదొడ్డిలో..

మిరుదొడ్డి(దుబ్బాక): ఆశావర్కర్ల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ మండల అధ్యక్షుడు మద్దెల అంజయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మిరుదొడ్డిలో సోమవారం సమ్మెకు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో మాలతి, కవిత, కమలమ్మ, లింగమ్మ, ఇందిర, స్వరూప, స్వప్న, సంగీత, అన్నమ్మ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

దుబ్బాకటౌన్: దుబ్బాక మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించినట్టు మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనితా భూంరెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా బతుకమ్మ పండగ కోసం రూ. 20 లక్షలు, వినాయక నిమజ్జనం కోసం రూ. 1 లక్ష కేటాయిస్తూ తీర్మానం చేశారు. అలాగే పలు అభివృద్ధి పనులపై ప్రత్యేకంగా చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అభివృద్ధికి గతంలో పురపాలకశాఖ మంత్రి కేటీఆర్ మంజూరు చేసిన నిధులతో డ్రైనేజీలతో పాటు చాలా రకాల అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్‌రెడ్డి, వైస్‌చైర్ పర్సన్ సుగుణ బాలకిషన్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ వనిత

కుష్టును ప్రాథమిక దశలోనే గుర్తించాలి

సిద్దిపేటరూరల్, దుబ్బాకరూరల్: కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తిస్తే అంగవైకల్యం రాకుండా జాగ్రత్త పడేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర కుష్టు వ్యాధి పరిశీలకురాలు సంతోషిలత అన్నారు. సోమవారం మండల పరిధిలోని పుల్లూరు పీహెచ్‌సీని పరిశీలించారు. చర్మంపై మొద్దుబారిన మచ్చలు, అనుమానితంగా ఉన్న వాటిని ప్రాథమిక దశలోనే గుర్తించాలని సూచించారు. కుష్టు వ్యాధి నివారణకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ అజీముద్దీన్, ఉదయ్‌కుమార్, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. అలాగే దుబ్బాక మండలంలోని తిమ్మాపూర్ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో కుష్టు వ్యాధిపై రాష్ట్ర పరిశీలకురాలు సంతోషిలత హాజరై అవగాహన కల్పించారు. అనంతరం మండలంలోని రామక్కపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంపీపీ కొత్త పుష్పలత అధ్యక్షతన ఆస్పత్రి అభివృద్ధిపై సమావేశం నిర్వహించారు. ఆస్పత్రి అభివృద్ధికి రూ. 75 వేల నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ హిమబిందు, రామక్కపేట సర్పంచ్ చింతల పద్మ, ఎంపీటీసీ శోభ, గంభీర్‌పూర్ సర్పంచ్ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాక రూరల్: మాట్లాడుతున్న సంతోషిలత



కోహెడలో కల్యాణలక్ష్మి చెక్కులతో లబ్ధిదారులు, ఎమ్మెల్యే సతీష్‌కుమార్

ప్రతిపక్షాల మాటలు నమ్మొద్దు

హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్

కోహెడ/కోహెడరూరల్(హుస్నాబాద్): ఎన్నికలు సమీపిస్తున్నందున కాంగ్రెస్, బీజేపీ నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలు ప్రజలు నమ్మొద్దని ఎమ్మెల్యే సతీష్‌కుమార్ పేర్కొన్నారు. మండలంలోని వెంకటేశ్వరపల్లిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్, పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మెట్ట ప్రాంతమైన కోహెడ కాళేశ్వరం నీటితో తడిసిందన్నారు. సీఎం కేసీఆర్ అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలపై ప్రజలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని కార్యకర్తలు సూచించారు. అలాగే మండలంలోని వెంకటేశ్వరపల్లి, రాంచంద్రాపూర్ గ్రామాల్లో నూత న పంచాయతీ, మహిళా భవనం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి, జెడ్పీటీసీ శ్యామల, కోహెడ ఫ్యాక్స్ చైర్మన్ దేవేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం కోహెడ రైతు వేదికలో వివిధ గ్రామాలకు చెందిన 102 మంది కల్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులను అందజేసి తారు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అలాగే కోహెడ మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

మహోన్నతుడు 'దీన్ దయాళ్'

జనసంఘ్ నేత పండిత్ దీన్ దయాళ్ జయంతిని సోమవారం జిల్లావ్యాప్తంగా బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. దీన్ దయాళ్ ఉపాధ్యాయ మహోన్నత దేశ భక్తుడని కొనియాడారు. నిత్యం దేశ అభివృద్ధి కోసం కృషి చేశారని పేర్కొన్నారు.



సిద్దిపేటలో దీన్‌దయాళ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు



దుబ్బాకలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు తదితరులు



హుస్నాబాద్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ లక్కిరెడ్డి తిరుమల తదితరులు

ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం

అధికారులకు ఏసీపీ సతీష్ సూచన

హుస్నాబాద్/చిన్నకోడూరు(సిద్దిపేట): వినాయక నిమజ్జనాన్ని ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఏసీపీ సతీష్ కోరారు. సోమవారం నిమజ్జనం జరిగే ఎల్లమ్మ చెరువు, పట్టణం నుంచి ఎల్లమ్మ దేవాలయం వరకు వచ్చే రోడ్డు, రూట్లను వివిధ శాఖల అధికారులతో కలసి పరిశీలించారు. ఈసందర్భంగా ఏసీపీ మట్లాడుతూ.. నిమజ్జనం జరిగే ప్రదేశంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూడాలని అధికారులకు సూచించారు. గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఈనెల 27న పెద్ద ఎత్తున వినాయక నిమజ్జనం ఉన్నందున వినాయక మండపాల నిర్వాహకులు పోలీస్‌ల సూచనలు, సలహాలు పాటించాలన్నారు. కార్యక్రమంలో సీఐ కిరణ్, ఎస్సై మహేష్, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. శోభాయాత్ర సమయంలో విగ్రహాలు విద్యుత్ తీగలకు తగలకుండా జాగ్రత్త పడాలని చిన్నకోడూరు ఎస్‌ఐ సుభాష్‌గౌడ్ సూచించారు.



ఎల్లమ్మ చెరువును పరిశీలిస్తున్న ఏసీపీ సతీష్

సెల్ఫీ విత్ గణేష్



మారుతీనగర్‌లో...



సిద్దిపేట పాత మార్కెట్‌లో...



నర్సాపూర్ చౌరస్తా సమీపంలో..



కుషాల్‌నగర్‌లో...

సంక్షిప్త వార్తలు

◆ నూతన నియామకం

బెజ్జంకి(సిద్దిపేట): కాంగ్రెస్ పార్టీ మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా గూడెం గ్రామానికి చెందిన గూడెల్లి శ్రీకాంత్‌ను నియమిస్తున్నట్లు కాంగ్రెస్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు సూర్యవర్మ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

◆ ప్రమాదాల నివారణకు చర్యలు

చేర్యాల(సిద్దిపేట): మండల పరిధిలోని ముస్త్యాల గ్రామ శివారులో మద్దూరు రోడ్డుకు ఇరువైపుల ప్రమాదకరంగా పెరిగిన ముళ్ల చెట్లను సోమవారం సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి జేసీబీ సహాయంతో తొలగించారు.

◆ నోట్‌బుక్‌ల పంపిణీ

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): సత్యసాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో కాళ్లకుంట కాలనీలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో సోమవారం విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సుడా డైరెక్టర్ మచ్చవేణుగోపాల్‌రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు రాజా ప్రభాకర్‌రెడ్డి, కౌన్సిలర్ భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

◆ సడక్ బంద్‌ను జయప్రదం చేయండి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలంటూ ఈనెల 29న చేపట్టిన సడక్ బంద్‌ను జయప్రదం చేయాలని జేఏసీ కో కన్వీనర్ కొంగరి వెంకట్‌మావో పిలుపునిచ్చారు.

◆ సిద్దిపేటలో రుద్రాక్ష మేళా

సిద్దిపేటజోన్: సిద్దిపేట హైదరాబాద్ రోడ్డు సుశీల్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన రుద్రాక్ష మేళాను సోమవారం జెడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ ప్రారంభించారు. నాలుగు రోజుల పాటు మేళా కొనసాగుంది. కార్యక్రమంలో నిర్వాహకులు దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

◆ ఇంటర్వ్యూలు

హుస్నాబాద్: పట్టణంలోని మోడల్ స్కూల్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో కేర్ టేకర్ పోస్టు కోసం సోమవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. 49 దరఖాస్తులు రాగా ఇంటర్వ్యూకు 17 మంది హాజరయ్యారు. మెరిట్ సాధించిన గడిపె సుజాత నియామకం అయినట్లు ఎంఈఓ దేశిరెడ్డి ధ్రువీకరించారు.

◆ సన్మానం

బెజ్జంకి(సిద్దిపేట): మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన మోడల్ స్కూల్ విద్యార్థులను సోమవారం హెచ్ఎం హర్జిత్‌కౌర్ పాఠశాలలో సన్మానించారు. కార్యక్రమంలో పీడీ కనకారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

◆ గ్రామాల్లో 'కవ్వంపెల్లి' పర్యటన

బెజ్జంకి(సిద్దిపేట): మండలంలోని వడ్లూరు, వీరాపూర్, తిమ్మాయపల్లె గ్రామాల్లో సోమవారం కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మానకొండూర్ ఇన్‌చార్జి కవ్వంపెల్లి సత్యనారాయణ పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దామోదర్, మండల అధ్యక్షుడు రత్నాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

◆ బీఎస్పీ నాయకుల అరెస్టు

మద్దూరు(హుస్నాబాద్): టీఎస్‌పీఎస్సీ బోర్డును రద్దు చేసి 30 లక్షల మంది నిరుద్యోగులకు న్యాయం చేయాలని బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో కలెక్టరేట్ ముట్టడికి వెళ్లే బీఎస్పీ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈసందర్భంగా బీఎస్పీ దూల్మిట్ట మండల అధ్యక్షుడు గుండె ఉదయ్ అరెస్టులపై మండిపడ్డారు.

◆ వాలీబాల్ కిట్లు పంపిణీ

వర్గల్(గజ్వేల్): మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల యువ క్రీడాకారుల కోసం సోమవారం ఏటూజెడ్ ఫౌండేషన్ చైర్మన్ మహ్మద్ జుబేర్‌పాష వాలీబాల్ కిట్లు పంపిణీ చేశారు.

◆ అర్హులకు రుణమాఫీ డబ్బులు

నంగునూరు(సిద్దిపేట): అర్హులకు రుణమాఫీ డబ్బులు అందజేస్తామని లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యజిత్ అన్నారు. కెనరా బ్యాంకు అధికారులతో సోమవారం పాలమాకులలో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు అడిగిన ప్రశ్నలు, సందేహాలు, అనుమానాలను బ్యాంకు అధికారులు నివృత్తి చేశారు. కార్యక్రమంలో జాప శ్రీకాంత్‌రెడ్డి, ఉమ సారయ్య, మహిపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

◆ ఎన్నిక

అక్కన్నపేట(హుస్నాబాద్): మండలంలోని జనగామ గీతా పారిశ్రామిక సహకార సంఘం నూతన అధ్యక్షుడిగా పూదరి బిక్షపతి ఎన్నికయ్యారు. ఈసందర్భంగా సోమవారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పెసరు సాంబరాజు సత్కరించారు.

◆ దాతల సహకారం అవసరం

కొండపాక(గజ్వేల్): ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు దాతల సహకారం అవసరమని ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని సిర్సనగండ్ల హైస్కూల్‌లో క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్, ఎస్టీయూ మండల శాఖ సంయుక్త ఆధ్వర్యంలో తాళ్ల లక్ష్మి జ్ఞాపకార్థం సోమవారం విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు లింగ శ్రీనివాస్, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు పట్నం భూపాల్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

◆ డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేత

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): మంత్రి హరీశ్‌రావు ఆదేశాల మేరకు పట్టణంలోని యువతి, యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌లు అందిస్తున్నట్టు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆలకుంట మహేందర్ పేర్కొన్నారు. సోమవారం 14వ వార్డులోని యువతీ, యువకులకు, జిల్లా రవాణాశాఖ కార్యాలయంలో లర్నింగ్ లైసెన్స్‌లను అందించారు.

◆ మాదిగలకు ప్రాధాన్యం కల్పించాలి

దౌల్తాబాద్(దుబ్బాక): మాదిగలను ఓటు బ్యాంక్‌గా చూడకుండా రాజకీయంగా ఎదిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు ప్రాధాన్యం కల్పించాలని దుబ్బాక నియోజకవర్గ మాదిగల రాజకీయ చైతన్య వేదిక కో–కన్వీనర్ దండోరా శివరాజ్ డిమాండ్ చేశారు.

◆ ఫార్మాసిస్టుల పాత్ర కీలకం



సిద్దిపేట: మాట్లాడుతున్న అధికారులు

సిద్దిపేటజోన్/గజ్వేల్‌రూరల్/చిన్నకోడూరు(సిద్దిపేట): వైద్య, ఆరోగ్యశాఖ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ ఫార్మాసిస్ట్ దినోత్సవాన్ని స్వచ్ఛ బడిలో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రోగ్రాం ఆఫీసర్ రజని, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ.. కరోనా సమయంలో ఫార్మసిస్ట్‌లు కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో వైద్యులు చంద్రశేఖర్, నాగజ్యోతి, సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. అలాగే గజ్వేల్‌లోని ప్రభుత్వాసుపత్రిలో పలువురు ఫార్మాసిస్టులను లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే చిన్నకోడూరు మండల పరిధిలోని ఇబ్రహీంనగర్ పీహెచ్‌సీ, చిన్నకోడూరు పీహెచ్‌సీలో పనిచేస్తున్న ఫార్మాసిస్టులను సన్మానించారు.